# సహకార సంక్షేమ సమితి

**SAHAKARA SAMKSHEMA SAMITHI (Regd.)**

**सहकार धर्म प्रचार, सेवा संस्थ**

**'Sahakara Nilayam'**, 8-6-363/87/14P, Manikanta Colony, Old Bowenpally,
Secunderabad - 500 011. TS. e-mail: coop.welfarecouncil@gmail.com Cell: 92485 91934


To,

Date: 19.10.2019

**శ్రీ కొండూరు రవీందర్ రావు గారికి,**

Chairman - Committee on Strengthening of CCS
President - TS Apex Coop. Bank

ఆర్యా!

**విషయం: ప్రాథమిక సంఘాల పునర్వ్యవస్థీకరణ ద్వారా జిల్లా బ్యాంకుల పటిష్టత కోసం – సహకార సంక్షేమ సమితి – నివేదన – గూర్చి**

సహకార అభివందనములు!

సహకార సంక్షేమ సమితి, ఒక స్వచ్ఛంద సేవా సంస్థ. సహకార ఉద్యమ అభివృద్ధి కాంక్షిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

తమరు తమ నాయకత్వములో సంఘాన్ని, బ్యాంకులను సమర్థవంతముగా నిర్వహిస్తూ అంతర్జాతీయంగా భారతదేశమునకు తెలంగాణ రాష్ట్రానికి సమున్నతమైన గుర్తింపును తెస్తున్నారు. తమరు మంచి సహకారవేత్త మరియు పాలన అనుభవజ్ఞులు.

సానుకూలమైన విధానాల ద్వారా సహకార వ్యవస్థ అభివృద్ధి చెందగలదు. భారతదేశము అనుసరిస్తున్న మిశ్రమ ఆర్థిక విధానములో, సహకార రంగము ఒక భాగము. ఈ సరళీకృత ఆర్థిక విధానములో పోటీతత్వము ప్రధాన కీలక అంశము. ఈ నేపథ్యంలో సహకార వ్యాపార క్షేత్రాలను, మనకు పోటీగానున్న ప్రైవేటురంగము, ప్రభుత్వాలను ప్రభావితము చేసి, పరోక్షంగా, సహకార రంగ వ్యాపార క్షేత్రాలను కబళించే విధంగా, విధానాలను రూపొందించే సామర్థ్యము ఆ రంగానికి ఉన్న విషయము గమనించాలి.

**మరొక్కమారు, సహకార భావనను పునశ్చరణ:**

- సహకార సంఘము ప్రత్యేక వ్యాపార సంస్థ. ప్రైవేటు ఆర్థిక విధానములో బాగము కాదు.
- ఇది వినియోగదారుల వ్యవస్థ, ప్రజాస్వామిక నిర్వహణ కీలక అంశము. సభ్యులు చురుకుగా పాల్గొనడము.
- సహకార ఫెడరల్ సంఘాలు, ప్రైవేటు రంగము యొక్క కంపెనీ వ్యవస్థకు సమాధానము. సహకార సంగాల మధ్య సహకారము అనేది సహకార సూత్రము. దీని ద్వారానే మనకు పోటీతత్వం ఏర్పడుతుంది.

ఈ క్రమములో మనము పై అంశాలకు లోబడే సహకార వ్యవస్థను నిర్మించుకుంటున్నాము.

సహకార విధానము ప్రభుత్వ పోషక సంస్థలు అనే భావన నుండి, వినియోగదారుల వ్యవస్థగా రూపాంతరము చెందుతున్న క్రమము యిది. సహకార విధానాల పట్ల ప్రజల, సభ్యుల అవగాహన రాహిత్యముచే నిర్వహణ పాత్రను ప్రధాన భాధ్యతగా సభ్యులు గమనించ లేని స్థితిలో ప్రభుత్వ రెగ్యులేటరీల అజమాయిషితో వ్యవస్థను చక్కదిద్దవచ్చు అనే భావనతో గతంలో ప్రాథమిక సంఘాలను పునర్వ్యవస్థీకరణ, మండలానికి ఒక సంఘము ఏర్పరిచారు.

*Contd...2*

ప్రభుత్వ పోషక సంస్థలుగా వర్ధిల్లినప్పుడు రెండు మూడు గ్రామాలకు ఒక సంఘముగా ఉండేది. అప్పుడు, రైతుల రుణ, ఇతర అవసరాలలో 67% సహకార రంగము అందించేది. సహకార సంఘాలు వినియోగదారుల వ్యవస్థ అని మార్పు చేసి దానికి అనుకూలంగా, సభ్యులు సంఘంలో చురుకుగా పాల్గొనేవిధంగా, సంఘాలు ఉంచాల్సింది. కాని దానికి భిన్నంగా సంఘాలను సభ్యులకు దూరము చేసారు. తద్వారా సభ్యుడు సంఘములో చురుకుగా పాల్గొనలేకపోవము జరుగుతుంది. ఇప్పుడు సహకార సంస్థలు రైతు అవసరాలలో 14% – 15% అందిస్తున్నాయి.

ఈ అంశాలను పరిశీలించడానికి పూర్వపు నల్గొండ జిల్లాలోని సంఘాలను దర్శించి, డేటాను సేకరించాము. ఈ సంఘాల డేటాను ఐదు విభాగాలు వర్గీకరించాము. 1) 7 గ్రామాల విస్తీర్ణము కలిగినవి, 2) 9 గ్రామాల విస్తీర్ణము కలిగినవి, 3) 10 గ్రామాల నుండి 20 గ్రామాల విస్తీర్ణము కలిగినవి, 4) 21 గ్రామాల నుండి 30 గ్రామాల విస్తీర్ణం కలిగినవి, 5) 31 గ్రామాలపై కలిగిన సంఘాలుగా విభజించాము.

## Anlysis of PACS of Erstwhile Nalgonda District

**Table - I**

**No. of Villages having ; 7 in each PACS**

| Name of PACS | No. of Villages | Distance of last vill. to PACS HQ. K.M. | Total Members | Share Capital in Lakshs Rs. | No. of Barrowers | % of barrowers to Total Members | No. of Godowns | No. of Staff | Non Credit Services | Banking Services no. Accts/ | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1. Kokkireni | 4 | 8 | 821 | 28 | 421 | 51 | 1 | 3 | | | |
| 2. Mjnagala | 4 | 6 | 1520 | 36 | 750 | 49 | 1 | 2 | 200 | | |
| 3. Akupamula | 5 | 5 | 968 | 43 | 558 | 58 | 2 | 3 | 66 | | |
| 4. Chilkuru | 7 | 4 | 3800 | 108 | 3260 | 86 | 5 | 7 | 50 | 50 | 40 |
| 5. Chimmiryala | 4 | 2 | 1590 | 37 | 1190 | 75 | 4 | 4 | 200 | 4 | 10 |
| 6. Gundriyala | 3 | 4 | 1373 | 38 | 932 | 68 | 3 | 4 | 1133 | 30 | 20 |
| 7. Kanapuram | 1 | | 520 | 23 | 400 | 77 | 2 | 3 | 842 | 2.42 | |
| 8. Yerravaram | 3 | 3 | 1684 | 46 | 986 | 59 | 3 | 5 | 300 | 1500 | 240 |
| 9. Kapugal | 2 | 5 | 1457 | 37 | 720 | 49 | 2 | 4 | | | |
| 10. Lingari | 4 | 5 | 1632 | 35 | 980 | 60 | 3 | 3 | 164 | | |
| 11. Amaravaram | 2 | 3 | 993 | 38 | 607 | 61 | 1 | 4 | 214 | 476 | 7.46 |
| 12. Huzurnagar | 5 | 5 | 1203 | 38 | 612 | 51 | 1 | 3 | 50 | 300 | 6 |
| 13. Dondapadu | 6 | 5 | 1600 | 26 | 350 | 22 | 1 | 3 | | | |
| 14. Yapala Singaram | 1 | | 1233 | 30 | 585 | 47 | 2 | 3 | 49 | | |
| 15. Burugadda | 5 | 2 | 1279 | 42 | 840 | 66 | 2 | 3 | 65 | | |
| 16. Ponugodu | 7 | 6 | 1568 | 35 | 800 | 51 | 2 | 5 | | 150 | 12 |
| 17. Penchikal dinne | 3 | 4 | 1024 | 29 | 472 | 46 | 1 | 3 | 220 | | |
| 18. Miryalaguda | 6 | 12 | 1049 | 35 | 541 | 52 | 2 | 4 | 232 | | |
| 19. Settipalem | 6 | 5 | 878 | 19 | 580 | 66 | 2 | 3 | 178 | | |
| 20. Babusaipet | 4 | 3 | 949 | 38 | 560 | 59 | 1 | 4 | 856 | | |
| 21. Gujja | 6 | 18 | 1490 | 34 | 690 | 46 | 2 | 3 | 82 | | |
| | | | | | | | | | | | |
| | | | **28631** | | **16834** | **57** | | | | | |

- ఈ పరిధిలో 21 ప్రాథమిక సంఘాలు వచ్చాయి.
- ఇవి సభ్యుని అందుబాటులో ఉన్నవిగా తేలుతున్నాయి.
- మొత్తము సభ్యులలో 57% మంది రుణ సౌకర్యాలు పొందుతున్నారు.
- ప్రతి సంఘానికి 1, 2 గోదాములు కలిగి ఉన్నాయి. వ్యాపారాన్ని పెంచుకోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయి.

Contd...3

**Table - II**

**No. of Villages having ; up to 9 Villages in each PACS**

| Name of PACS | No. of Villages | Distance of last vill. to PACS HQ. K.M. | Total Members | Share Capital in Lakshs Rs. | No. of Barrowers | % of barrowers to Total Members | No. of Godowns | No. of Staff | Non Credit Services | Banking Services no. Accts/ Deposits | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1. Aroor | 9 | 15 | 2900 | 43 | 1200 | 42 | 2 | 3 | 250 | | |
| 2. Chityala | 9 | 13 | 2090 | 28 | 192 | 9 | 4 | 5 | 1254 | | |
| 3. Yellareddyguda | 8 | 7 | 1390 | 24 | 441 | 32 | 1 | 2 | 500 | | |
| 4. Ananthagiri | 8 | 7 | 2394 | 61 | 1465 | 61 | 2 | 5 | 800 | 13 | 32 |
| 5. Mellacheruvu | 8 | 5 | 3300 | 106 | 1815 | 55 | 5 | 8 | 149 | 2500 | 930 |
| 6. Vemulapally | 9 | 7 | 1425 | 45 | 620 | 44 | 2 | 5 | 348 | | |
| 7. arayanpur | 9 | 20 | 1556 | 46 | 922 | 59 | 2 | 4 | 370 | 250 | 98 |
| | | | | | | | | | | | |
| | | | **15055** | | **6655** | **44** | | | | | |

– ఈ పరిధిలో 7 సంఘాలు వచ్చాయి.

– ఇవి సభ్యుని అందుబాటులో ఉన్నాయి.

– మొత్తము సభ్యులలో 44% మంది రుణము పొందుతున్నారు.

– ప్రతి సంఘము 1 నుండి 5 వరకు గోదాములు సౌకర్యాలు ఉన్నాయి.

**Table - III**

**No. of Villages having ; 10 to 20 Villages in each PACS**

| Name of PACS | No. of Villages | Distance of last vill. to PACS HQ. K.M. | Total Members | Share Capital in Lakshs Rs. | No. of Barrowers | % of barrowers to Total Members | No. of Godowns | No. of Staff | Non Credit Services | Banking Services no. Accts/ Deposits | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| | | | | | | | | | | | |
| 1. Wangapally | 10 | 15 | 2200 | 40 | 650 | 30 | 2 | 4 | | | |
| 2. Yadagirigutta | 17 | 12 | 2619 | 39 | 1100 | 42 | 3 | 4 | | | |
| 3. FSCS Mothkur | 13 | 15 | 4300 | 67 | 1271 | 30 | 5 | 2 | 972 | 380 | 45 |
| 4. Addagudur | 19 | 12 | 2930 | 71 | 1800 | 61 | 2 | 4 | 66 | | |
| 5. Narketpally | 19 | 23 | 2198 | 47 | 480 | 22 | 2 | 4 | 257 | | |
| 6. Kethepally | 18 | 15 | 2780 | 45 | 585 | 21 | 4 | 2 | 732 | | |
| 7. Tadwai | 16 | 18 | 4381 | 68 | 1307 | 30 | 3 | 7 | | | |
| 8. Nadiguda (Petro bunk) | 19 | 30 | 3300 | 106 | 1220 | 37 | 2 | 8 | 179 | 1600 | 7 |
| 9. Kodada | 15 | 20 | 6470 | 134 | 3512 | 54 | 7 | 12 | 770 | | |
| 10. Bethovele | 10 | 7 | 3770 | 79 | 2355 | 62 | 3 | 7 | 28 | 10 | 2 |
| 11. Chintalapalem | 15 | 20 | 3164 | 31 | 415 | 13 | 1 | 3 | | 520 | 102 |
| 12. Sarvaram | 20 | 25 | 2645 | 55 | 967 | 37 | | | | | |
| 13. Rapnpgudem | 15 | 20 | 3307 | 88 | 1796 | 54 | 3 | 8 | 269 | 1500 | 261 |
| 14. Neradicherla | 14 | 10 | 1485 | 39 | 448 | 30 | 1 | 4 | 43 | | |
| 15. Chillepalli | 14 | 14 | 3105 | 62 | 2049 | 66 | 3 | 6 | 123 | | |
| 16. Alagadapa | 15 | 15 | 3308 | 15 | 870 | 26 | 4 | 5 | 249 | | |
| 17. Thungapahad | 10 | 5 | 752 | 22 | 450 | 60 | 1 | 4 | 906 | 300 | |
| 18. Thripuraram | 16 | 30 | 3423 | 85 | 991 | 30 | 3 | 6 | 136 | | |
| 19. Pedadevulapallem | 15 | 18 | 2615 | 68 | 2086 | 80 | 2 | 5 | 466 | | |
| | | | | | | | | | | | |
| | | | **58752** | | **24352** | **41** | | | | | |

– ఈ పరిధిలో 19 సంఘాలు వచ్చాయి.

– ఇవి సభ్యునికి అందుబాటులో లేవు. సంఘ కార్యాలయము 15–30 కి.మీ. దూరములో ఉన్నాయి.

– మొత్తము సభ్యులలో 41% మంది మాత్రమే రుణము పొందుతున్నారు.

– నడిగూడ సంఘము పెట్రోల్ బంక్ నడుపుతూ సంఘాలకు ఆదర్శంగా ఉంది.

**Table - IV**

| No. of Villages having ; 21 to 30 Villages in each PACS | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Name of PACS | No. of Villages | Distance of last vill. to PACS HQ. K.M. | Total Members | Share Capital in Lakshs Rs. | No. of Barrowers | % of barrowers to Total Members | No. of Godowns | No. of Staff | Non Credit Services | Banking Services no. Accts/ Deposits | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| | | | | | | | | | | | |
| 1. Bhongiri | 28 | 18 | 3450 | 53 | 730 | 21 | 4 | 4 | 2000 | no | no |
| 2. B.Ramaram | 24 | 14 | 2540 | 35 | 450 | 18 | 3 | 3 | 426 | no | |
| 3. Renikunta | 23 | 12 | 3702 | 50 | 1276 | 35 | 3 | 6 | 100 | | |
| 4. Gundala | 21 | 14 | 4365 | 85 | 2227 | 51 | 2 | 5 | 125 | | 14.47 |
| 5. Athmakoor | 28 | 20 | 3619 | 47 | 900 | 25 | 3 | 5 | 123 | | |
| 6. Valigonda | 23 | 18 | 6403 | 85 | 2950 | 46 | 5 | 7 | 1700 | | |
| 7. Ramannapet | 23 | 18 | 3726 | 54 | 620 | 17 | 3 | 5 | 340 | | |
| 6. Kottangaguda | 23 | 15 | 3059 | 41 | 820 | 27 | 4 | 3 | 1670 | 446 | 25 |
| 8. Thatikal | 28 | 14 | 3861 | 45 | 977 | 25 | 5 | 3 | 1338 | | |
| 9. Suryapet | 27 | 25 | 4844 | 53 | 1166 | 25 | 4 | 5 | 1176 | | |
| 10. Thipparthy | 23 | 18 | 5035 | 56 | 1250 | 25 | 3 | 4 | 2300 | | |
| 11. Munugodu | 27 | 15 | 5071 | 49 | 1000 | 20 | 5 | 5 | 100 | | |
| | | | | | | | | | | | |
| | | | **49675** | | **14366** | **28** | | | | | |

- ఈ పరిధిలో 11 సంఘాలు వచ్చాయి.
- ఇవి సభ్యుని అందుబాటులో లేవు.
- గ్రామాలకు సంఘకార్యాలయము 15–25 కి.మీ. దూరంలో ఉంది.
- మొత్తము సభ్యులలో 28% మంది మాత్రమే రుణము పొందుతున్నారు.

**Table - V**

| No. of Villages having ; above 31 Villages in each PACS | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Name of PACS | No. of Villages | Distance of last vill. to PACS HQ. K.M. | Total Members | Share Capital in Lakshs Rs. | No. of Barrowers | % of barrowers to Total Members | No. of Godowns | No. of Staff | Non Credit Services | Banking Services no. Accts/ Deposits | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1. Bibinagar | 32 | 14 | 3248 | 52 | 881 | 27 | 2 | 4 | 330 | no | |
| 2. Thurkapally | 31 | 15 | 2530 | 40 | 710 | 28 | 1 | 3 | | | |
| 3. S. Gouraram | 32 | 10 | 4112 | 60 | 1005 | 24 | 4 | 3 | 1200 | 250 | 75 |
| 4. Chilvemula | 42 | 35 | 5600 | 50 | 1160 | 21 | 5 | 3 | 686 | 300 | 60 |
| | | | | | | | | | | | |
| | | | **15490** | | **3756** | **21** | | | | | |

- ఈ పరిధిలో 4 సంఘాలు వచ్చాయి.
- ఇవి సభ్యునికి అందుబాటులో లేవు.
- గ్రామాలకు సంఘకార్యాలయము 14–35 కి.మీ. దూరంలో ఉంది.
- మొత్తము సభ్యులలో 21% మంది మాత్రమే రుణము పొందుతున్నారు.

*Contd...5*

| Table No. | No. of Societies | Total Members | Borrowers | % of borrowers to total |
|---|---|---|---|---|
| I | 21 | 28631 | 16834 | 57 |
| II | 7 | 15055 | 6655 | 44 |
| III | 19 | 58752 | 24352 | 41 |
| IV | 11 | 49675 | 14366 | 28 |
| V | 4 | 15490 | 3756 | 21 |
| **Total** | **62** | **1,67,603** | **65,963** | **39** |

- పై పట్టిక ద్వారా సొసైటీ 39% సభ్యులకు మాత్రమే రుణం యిస్తున్నాయి. మిగతా 61% సభ్యులకు ఇవ్వడం లేదు.
- గ్రామాల సంఖ్య పెరిగే కొద్ది రుణం పొందుతున్న సభ్యుల శాతము తగ్గడము గమనించగలరు.
- ఒక అంచనా ప్రకారం ఇంకా 40% రుణ సౌకర్యము పొందే అర్హతకలిగిన రైతులు సంఘాలలో ఇంకనూ చేరలేదు.
- సభ్యునికి అందుబాటులోకి వస్తే అందరికి సభ్యత్వం చేర్చుకోవచ్చు.

**సంఘ అభివృద్ధికి అడ్డంకులు:**

1. I.M.B.P. (Individual Member Borrowing Power) అంశాన్ని సంఘ by law తక్కువగా ఉన్నందున, సంఘానికి ఇచ్చే స్థాయి ఉన్నప్పటికి అవి ఇవ్వలేకపోతున్నాయి. ఆ సభ్యులు వాణిజ్య బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు.
2. రుణమాఫి గాని, వడ్డీ మాఫిగాని సభ్యుని ఖాతాలో మార్పు చేసిన రోజున సంఘానికి ఆ మొత్తాలు అందకపోవము వలన జిల్లా బ్యాంకు ఆ మొత్తాలపై వడ్డీవేస్తున్నాయి. ఈ కారణముగా సంఘాల నష్టాలను ప్రదర్శిస్తున్నాయి.

**సహకార సంస్థలు అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో సంఘాల విస్తీర్ణ పరిధి గ్రామాలు.**

| No. | State | Total Villages | PACS | No. of Villages in PACS |
|---|---|---|---|---|
| 1 | Gujarat | 18,544 | 8,535 | 2 |
| 2 | Maharashtra | 43,722 | 21,181 | 2 |
| 3 | Kerala | 1,364 | 1,647 | 1 |
| 4 | Tamilnadu | 16,317 | 4,520 | 4 |
| 5 | Telangana | 12,751 | 799 | 16 |

**సూచనలు:**

1. పై పరిశీలన ద్వారా ప్రాథమిక సంఘాలను సభ్యులకు అందుబాటులో తేవడానికి 7 లేదా 8 గ్రామాలకు ఒక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేస్తూ సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ జరగాలి.
2. IMBP రుణ పరిమితిని రూ. 3 లక్షల వరకు పెంచుకుంటూ by law అమెండ్‌మెంట్ చేయాల్సి ఉంది.

*Contd...6*

**జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల పటిష్టత:**

ప్రాథమిక సహకార సంఘాలు సభ్యుని చొరవకు అందుబాటులోకి లేనందు ఆ ప్రాథమిక సంఘాల సమాఖ్య అయిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కూడా ఆ ప్రభావానికి గురి అయింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పునర్వ్యవస్థీకరించడము ద్వారా జిల్లా బ్యాంకులు సమర్థవంతంగా పనిచేస్తాయి.

**ఒరిస్సా రాష్ట్రం మార్గము:**

తెలంగాణ రాష్ట్రంలో 10 జిల్లాల నుండి 31 జిల్లాలలు మారినందున, 31 జిల్లా బ్యాంకుల ఏర్పాటు ప్రస్తుత తరుణంలో సాధ్యం కాదు. కాగా, ఒరిస్సా రాష్ట్రం సహకార ఉద్యమము పరిశీలిస్తే, అక్కడ కూడా 17 జిల్లాలనుండి ....... జిల్లాల వరకు మార్పు చెందాయి. కాని వారు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులను యథాతథంగా ఉంచి Dist. Coop. Central Bank లను Coop. Central Bank గా మార్పు చేసుకుని ప్రాథమిక సంఘాలకు మంచి సేవలు అందిస్తున్నాయి.

ఆ రాష్ట్రంలో రైతుల రుణ, ఇతర అవసరాలలో సహకార బ్యాంకులు 65% ఇస్తున్నాయి. వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు కలిపి 35% యిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రస్తుతమున్న 9 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులను సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ లేదా రీజనల్ సహకార కేంద్ర బ్యాంకుగా పేరు మార్చుకోవడము ఉత్తమంగా ఉంటుంది.

అదే సమయములో ప్రాథమిక సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ జరగడము అతిముఖ్య అంశము.

పై సూచనలను సానుకూలంగా పరిశీలించ ప్రార్థన.

తమరి విధేయుడు

S. Bhoomaj

(సంభారపు భూమయ్య)

డైరెక్టర్